# ఆకాశవాణి విజయవాడ కేంద్రం

## ప్రాంతీయ వార్తా విభాగం

## **ప్రాంతీయ వార్తలు**

**తేది : 01-10-2025** **సమయం : 1.20 గంటలు**

---

# ముఖ్యాంశాలు

**1. ఆర్ఎస్ఎస్ శతాబ్ది ఉత్సవాలలో ప్రధానమంత్రి నరేంద్రమోదీ ఈరోజు పాల్గొన్నారు.**

**2. రెపో రేటును 5.5 శాతం వద్ద స్థిరంగా కొనసాగిస్తున్నట్లు భారతీయ రిజర్వ్ బ్యాంకు గవర్నర్ సంజయ్ మల్హోత్రా వెల్లడించారు.**

**3. రాష్ట్ర వ్యాప్తంగా ఎన్టీఆర్ భరోసా కింద పింఛన్ల పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారు.**

**4. రాజమహేంద్రవరం నుండి తిరుపతికి నడిచే నూతన విమాన సర్వీసును కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి కె.రామ్మోహన్ నాయుడు ప్రారంభించారు.**

**5. ఆరోగ్యవంతమైన సమాజం కోసం పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలని వైద్య ఆరోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ కోరారు.**

==========================

ఢిల్లీలో ఈరోజు జరిగిన రాష్ట్రీయ స్వయంసేవక్-సంఘ్ -ఆర్ఎస్ఎస్ శతాబ్ది ఉత్సవాల్లో ప్రధానమంత్రి నరేంద్రమోదీ పాల్గొన్నారు. ఈ సందర్భంగా స్మారక తపాలా స్టాంప్, నాణేన్ని విడుదల చేశారు. అనంతరం ప్రధానమంత్రి మాట్లాడుతూ...

..వాయిస్... 25 సెకన్లు

--------------------------

రెపో రేటును 5.5 శాతం వద్ద స్థిరంగా కొనసాగిస్తున్నట్లు భారతీయ రిజర్వ్ బ్యాంకు - ఆర్బీఐ గవర్నర్ సంజయ్ మల్హోత్రా తెలిపారు. ముంబైలో జరిగిన ద్రవ్య పరపతి విధాన కమిటీ -ఎంపిసి సమీక్ష నిర్ణయాలను ఆయన ఈరోజు పాత్రికేయులకు వెల్లడించారు. ప్రస్తుత ఆర్థిక సంవత్సరానికి ద్రవ్యోల్బణం 2.6 శాతంగా ఉంటుందని అంచనా వేసినట్లు తెలిపారు. రెపో రేటును మార్చకుండా ఉండేలా ఎంపిసి ఏకగ్రీవంగా ఓటు వేసిందని తెలుపుతూ

వాయిస్ ..21 సెకన్లు

---------------------------

ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఈరోజు విజయనగరం జిల్లాలో పర్యటిస్తున్నారు. పర్యటనలో భాగంగా జిల్లాలోని గజపతినగరం నియోజకవర్గం దత్తి గ్రామంలో ఎన్‌టిఆర్ భరోసా సామాజిక పింఛన్ల పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్నారు.

మరోవైపు రాష్ట్ర వ్యాప్తంగా ఎన్టీఆర భరోసా కింద పింఛన్ల పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారు. ఇందులోభాగంగా అనంతపురం, కృష్ణా, పల్నాడు, అంబేద్కర్ కోనసీమ, తిరుపతి, శ్రీపొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లాల్లో జరిగిన కార్యక్రమాల్లో స్థానిక ప్రజాప్రతినిధులు పాల్గొని లబ్దిదారులకు పింఛన్ల నగదును అందజేశారు. అలాగే పార్వతీపురం మన్యం జిల్లా ఉల్లిభద్ర గ్రామంలో గిరిజన సంక్షేమ శాఖ మంత్రి గుమ్మిడి సంధ్యారాణి పింఛన్లను పంపిణీ చేశారు. అనంతరం మంత్రి మాట్లాడుతూ...

..వాయిస్.. 34 సెకన్లు

---------------------------

తూర్పు గోదావరి జిల్లా రాజమహేంద్రవరం నుండి తిరుపతికి నడిచే నూతన విమాన సర్వీసును కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి కె.రామ్మోహన్ నాయుడు ఢిల్లీ నుంచి దృశ్య మాధ్యమ విధానంలో ప్రారంభించారు. ఈ సందర్భంగా కేంద్ర మంత్రి మాట్లాడుతూ, అలయన్స్ ఎయిర్ సంస్థ ఆధ్వర్యంలో వారానికి మూడు రోజులు మంగళ, గురు, శనివారాల్లో ఈ విమాన సర్వీసులు ఉంటాయని చెప్పారు. ఈ సర్వీసుతో రాజమహేంద్రవరం–తిరుపతి మధ్య ప్రయాణ సమయం గణనీయంగా తగ్గుతుందని తెలిపారు.

---------------------------

ప్రజాసేవ, సుపరిపాలనకు ప్రాధాన్యమిస్తూ ప్రధానమంత్రి నరేంద్రమోదీ నేతృత్వంలోని ఎన్డీయే ప్రభుత్వం భారత్‌ను అభివృద్ధి చెందిన దేశంగా మార్చేందుకు కృషి చేస్తోంది. "సేవా పర్వ్" పేరుతో ఆకాశవాణి విజయవాడ ప్రాంతీయ వార్తా విభాగం ప్రత్యేక కథనాలను అందిస్తోంది. ఇందులో భాగంగా కేంద్రప్రభుత్వం అమలు చేస్తున్న కిసాన్ సమ్మాన్ నిధి పథకం గురించి ఈ రోజు తెలుసుకుందాం.

వాయిస్ ఓవర్ ( 1.35 సెకన్లు )

---------------------------

వస్తు సేవల పన్ను –జీఎస్టీ తగ్గింపుతో ప్రజలకు ఆర్థిక లబ్ధి చేకూరుతుందని సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డోలా శ్రీ బాల వీరాంజనేయ స్వామి అన్నారు. ప్రకాశం జిల్లా సంతనూతలపాడు నియోజకవర్గం మద్దిపాడులో "సూపర్ జీఎస్టీ– సూపర్ సేవింగ్స్" అవగాహన కార్యక్రమంలో మంత్రి ఈరోజు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జీఎస్టీ తగ్గింపు వల్ల ప్రజలకు ఆయా రంగాల్లో జరిగే మేలుపై నెల రోజుల పాటు రాష్ట్ర ప్రభుత్వం అవగాహన కార్యక్రమాలను నిర్వహిస్తోందని చెప్పారు.

---------------------------

రాష్ట్రంలోని కృష్ణా నదీ పరివాహక ప్రాంతంలో ప్రజలు, అధికారులు అప్రమత్తంగా ఉండాలని రెవెన్యూ శాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్ తెలియజేశారు. బాపట్ల జిల్లాలోని రేపల్లె మండలం పెనుమూడి వద్ద ఉన్న పల్లె

పాలెం గ్రామంలో వరద ముంపు ప్రాంతాలను మంత్రి నిన్న పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ

వాయిస్ ..28 సెకన్లు

---------------------------

ఆరోగ్యవంతమైన సమాజం కోసం పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలని వైద్య ఆరోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ కోరారు."స్వచ్ఛతా హి సేవ" కార్యక్రమంలో భాగంగా శ్రీ సత్యసాయి జిల్లా ధర్మవరం పట్టణంలోని మున్సిపల్ కార్యాలయంలో నిర్వహించిన పారిశుద్ధ్య కార్మికుల ఆరోగ్య శిబిరాన్ని మంత్రి నిన్న ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, పరిసరాలను పరిశుభ్రంగా ఉంచడటంలో పారిశుద్ధ్య కార్మికులు ముఖ్య పాత్ర పోషిస్తారన్నారు. పచ్చదనం – పరిశుభ్రత, పర్యావరణ పరిరక్షణ, నీటి వినియోగం వంటి అంశాలపై అవగాహన కల్పించేందుకు స్వచ్ఛతా హి సేవా వంటి కార్యక్రమాలు ఉపయోగపడతాయని తెలిపారు.

---------------------------

ఆంధ్రప్రదేశ్ పర్యాటక శాఖ గ్లోబల్ టూరిజం అవార్డు –2025 కు ఎంపికైంది. ఈ మేరకు ఢిల్లీలో నిన్న జరిగిన కార్యక్రమంలో రాష్ట్ర ప్రభుత్వ పర్యాటక శాఖ తరపున టూరిజం కన్సల్టెంట్ నిషితా గోయల్ ఈ అవార్డును అందుకున్నారు. నూతన పర్యాటక విధానం, టూరిజం సర్క్యూట్లను అభివృద్ధి, మౌలిక సదుపాయాల కల్పన, స్థిరమైన పర్యాటక అభివృద్ధి వంటి అంశాలతో ఈ పురస్కారానికి ఎంపికైందని రాష్ట్ర పర్యాటకశాఖ ఒక ప్రకటనలో పేర్కొంది.

---------------------------

పశ్చిమ మధ్య బంగాళాఖాతంలో అల్పపీడనం ఏర్పడిందని, రేపటికి ఇది వాయుగుండంగా బలపడుతుందని అమరావతి వాతావరణ కేంద్రం వెల్లడించింది. దీని ప్రభావంతో రాష్ట్రంలో ఈరోజు, రేపు మోస్తరు నుంచి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతారవరణ శాఖ అధికారి జి.లక్ష్మీ తెలియజేశారు.

======================